చంద్రబాబు పాలనతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ

ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర-కవిటి : రాష్ట్రంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు కొనసాగాలన్నారు. అపుడే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని శ్రీకాకుళం పార్లమెంటరీ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈమేరకు మంగళవారం మండలంలోని బి.గొనపపుట్టుగ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మండలంలోని వరక గ్రామ పంచాయతీలోని నర్తుపుట్టుగ గ్రామంలో సుమారు 35 కుటుంబాలు వారు ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అశోక్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ రామ్మోహన్ నాయుడు ఎమ్మెల్యే అశోక్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే బి గొనపపుట్టుగ గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు శమళ్ళ సర్వేశ్వరరావు తన అనుచరులతో టిడిపి పార్టీలో చేరారు. అనంతరం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉన్న అన్ని పథకాలను ప్రజలకు అందచేస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి జగన్ ఘోరంగా వైఫల్యం చెందాడని విమర్శించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కంచుకోట అయిన ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో గెలుపొంది మరోసారి చరిత్ర సృష్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మెండ దాస్‌నాయుడు, నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పి.కృష్ణారావు, జగదీష్ పట్నాయక్, శోభన్‌బాబు, సురాడ చంద్రమోహన్,ఎస్వి రమణ, కుర్రాయి వాసుదేవరావు,సంతోష్ కుమార్ పట్నాయక్,బంగారు కురయ్య, బాసుదేవ్ రౌలో,మని చంద్రప్రకాష్,మురళి పట్నాయక్,లోళ్ళ శ్రీనివాస్, నియోజకవర్గ తెదేపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపైన మురుగు నీరు

విశాలాంధ్ర-జలుమూరు: జలుమూరు మండలం, కొమనపల్లి గ్రామ పంచాయతీ మెయిన్ రోడ్ కూడలి దగ్గర మురికి నీరు బోరు వెల్ డ్రైనేజీ లేక నీరు మొత్తం రోడ్ల పైనే నిలిచిపోతుంది. ఈ పరిస్థితిని చూసి ప్రజలు అధికారులకు పలుమార్లు చెప్పుకున్న ప్రయోజనం లేదు. ముఖ్యగా ఇది నిత్య శ్రీముఖలింగేశ్వరస్వామి దర్శనం కోసం వేలాది వాహనాలు వస్తూ ఉన్నవి ఆ రోడ్డుపైన్ ఉండే ప్రయాణికులు మరియు దగ్గరలో ఉండే షాప్ వాళ్లకు చాలా ఇబ్బంది కలుగుతుంది రానున్నది వర్షం కాలం కావున ఇప్పుడే డ్రానేగి ఇస్తేనే బాగుంటుంది దీని పైన ఉన్నతాధికారులను అడిగినా ప్రయోజనం లేదంటున్నారు. అక్కడ ఉన్న ప్రజలని దృష్టిలో పెట్టికొని ఇప్పటికైన ఇటువంటి రోడ్లలకు డ్రానేగి వేయిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు. స్థానికులు కూడా దీనిపై దృష్టి పెట్టి జగన్నకు చెబుదాం కాల్ చేసిన ఎదో రిపోర్ట్ పెట్టి మమ అనిపిస్తారని అనుకుంటున్నారు. రోడ్లు వేసి ఇన్ని సంవత్సరాలు అవ్వుతున్న డ్రానేగి వెయ్యక పోవడం అధికారుల నిర్లక్ష్యం, ఈ వ్యవస్థ పైన ప్రజలు మండిపడు తున్నారు. దీని పైన అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి ఇప్పటి కైనా ఉన్నతి అధికారులు చొరవతో డ్రైనేజీ వేస్తారని ప్రజలు వేడుకుంటున్నారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను మంగళవారం మున్సిపల్ డిఈ బల్ల హరి పరిశీలించారు. పనులు చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఇష్టానుసారంగా రోడ్డు విస్తరణ పనులను చేపడితే బిల్లులు చెల్లించడం కుదరదని కాంట్రాక్టర్‌కు హెచ్చరించారు నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలన్నారు. విస్తరణ పనుల్లో భాగంగా కాలువ లింకులు కలపకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో లింకులు పనులు చేపడుతుమన్నారు. ఆగస్టు నెల ఆఖరి నాటికి విస్తరణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. ఆయనతో పాటు మున్సిపల్ ఎఇ అవినాష్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

డాక్టర్‌పై మండిపడిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిపై టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో డాక్టర్ ప్రవర్తించిన తీరు, విధులకు సక్రమంగా హాజరు కాకపోటవంపై ఎంపిటిసి ప్రతినిధి, సర్పంచ్ ప్రతినిధి చింతాడ చిన్నారావు,, సూరాడ వెంకటేష్ లు,ఇటీవల జరిగిన మండల సర్వ సబ్య సమావేశంలో ప్రశ్నించిన విషయం విధితమే. ఈమేరకు సబ్ కలెక్టర్ మంగళవారం ఆసుపత్రిని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన వచ్చిన రోగులకు సరైన వైద్యం ఇవ్వడం లేదని, సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని ఉన్న అభియోగంపై దర్యాప్తు నిర్వహించారు. ఇకముందు ఇలాంటివి జరిగితే సహించేది లేదని సబ్ కలెక్టర్ హెచ్చరించారు. ఆయనతో పాటు స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు సర్పంచ్ బసకల లక్ష్మీకాంతం, వైకాపా నాయకులు బుసకల లక్షయ్య ఉన్నారు.

న్యాయవాదుల సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించాలి

- ఇండియన్ అసోసియేషన్ లాయర్స్ డిమాండ్

విశాలాంధ్ర-అరసవల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న న్యాయవాదుల సమస్యలను కాలపరిమితి ఆధారంగా పరిష్కరించాలని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యానారావు, ఐఎఎల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కూన అన్నంనాయుడు డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా కోర్టు ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం, న్యాయవాదుల సంక్షేమ నిధి మొత్తాన్ని రూ.10లక్షలకు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా చార్ట్ ఆఫ్ డిమాండ్స్‌ను మీడియాకు విడుదల చేశారు. న్యాయమూర్తుల మాదిరిగానే న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలన్నారు. న్యాయవాదుల సంక్షేమ నిధికి పెండింగ్‌లో ఉన్న రూ. 75 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లా నేస్తం పథకానికి అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పొన్నాడ రాము, ఉపాధ్యక్షులు జి.చంద్రమౌళి, కార్యదర్శి చిన్నారావు, లైబ్రరీ కార్యదర్శి ఎం భవానీప్రసాద్, స్పోర్ట్స్ కార్యదర్శి గంగు భాస్కరరావు, మహిళా ప్రతినిధి హరిప్రియ, ట్రెజరర్ ఎ. లక్ష్మీనారాయణ, ఎపీ బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావులు, న్యాయవాదులు ఎ. కష్ణరాజు, ఎన్ని రమేష్, బీవి రమణ, వరప్రసాదరావు, మామిడి క్రాంతి, మురళీ కష్ణ, కూన కసవయ్య, పైడి జోగారావు, బగాది అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణం అమలుచేయాలి : ఐ.ఏ.ఎల్ డిమాండ్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : చాలా సందర్భాల్లో న్యాయవాదులు తమ ఇబ్బందులను పక్కన పెట్టి కక్షిదారుల కోసం, సమాజ హితం కోసం సేవలను అందివ్వడం జరుగుతుందని, అటువంటి న్యాయవాదులపై ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ దాడులు హేయమైన చర్యలని ఐ.ఏ.ఎల్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజ్ పాత్రో అన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారాన్ని ఉద్దేశించి ఐ.ఏ.ఎల్ ఇచ్చిన పిలుపుతో మంగళవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఐ.ఏ.ఎల్ స్థానిక యూనిట్, ఇచ్ఛాపురం బార్ అసోసియేషన్ సమన్వయంతో నిరసన చేపట్టి, న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏ.పి ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని, చనిపోయిన న్యాయవాదుల కుటుంబాలకు ఇవ్వాల్సిన పరిహారాలకు సంబంధించి మ్యాచింగ్ గ్రాండ్ బకాయి 30 కోట్ల రూపాయలను తక్షణం విడుదల చేయాలని, జూనియర్ న్యాయవాదులకు ఎప్పటికప్పుడు లా నేస్తం అందివ్వాలని, హెల్త్‌కార్డులను ప్రభుత్వం అందివ్వాలని, కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులకు, కక్షిదారులకు క్యాంటిన్, పార్కింగ్, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని, న్యాయవాదుల వెల్ఫేర్ గ్రాంట్‌కు ఇవ్వాల్సిన 75కోట్ల బకాయిని విడుదల చేయాలని, న్యాయవాదుల మరణాంతరం అందించే పరిహారాన్ని పది లక్షలకు పెంచాలని ఈ సందర్భంగా ఐ.ఏ.ఎల్ తరపున పాత్రో డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో ఐ.ఏ.ఎల్ లోకల్ యూనిట్ ప్రతినిధులు కె. ప్రసాద్, ఎన్వీఎస్ రంగారావు, ఏ. భైరాగి, న్యాయవాదులు ఎస్.ఎల్ నారాయణ, ఎస్.రమణయ్య, బి. జగ్గారావు, పి. వరలక్ష్మి, ఎం.కె. సామంత్, గిన్ని సీతయ్య, జె. కామేష్, దక్కత క్రిష్ణమూర్తి, బి.జి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ రోగికి పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం డోకులపాడు గ్రామానికి చెందిన చొక్కరి శాంతమూర్తికి, చినడోకులపాడు గ్రామానికి చెందిన రెయ్యి శాంతా రావులు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. వీరు డయాలసీస్ చేయించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. వీరికి కిడ్నీ పింఛను క్రింద ప్రభుత్వం అందించిన పదివేల రూపాయలు పింఛను సర్పంచ్ వడ్డి సరిత కరుణాకర్ మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి కొవిరి ఢిల్లీశ్వరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గునభద్ర గ్రామంలో జగనన్న సురక్షా

పలు ధ్రువీకరణ పత్రాలు జారీ

విశాలాంధ్ర-కొత్తూరు : ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్షా కార్యక్రమం మండలం గుణభద్ర గ్రామంలో మంగళవారం నిర్వహించారు. వివిధ ధ్రువీకరణ పత్రాలను కావలసిన వారికి ఈ సందర్భంగా అందజేసారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇది ఓ మంచి కార్యక్రమం వారు కోరిన ప్రకారం గ్రామంలోకి వచ్చి నేరుగా వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేయడం జరుగు తుందని అన్నాడు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి కామక భాగ్యవతి, స్థానిక సర్పంచ్ వాణి, వైసీపీ మండల కమిటీ అధ్యక్షులు సారిపల్లి ప్రసాద్ రావు, వైసీపీ నాయుకులు గండివలస అనందరావు కె.వైకుంతరావు, దాస్, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

9న జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్ వద్ద గల వైఎస్ఆర్ కళ్యాణ మండపం వేదికగా ఈ నెల 9న (ఆదివారం) జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను నిర్వహిస్తున్న ట్లుగా శ్రీకాకుళం జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి తైక్వాండో శ్రీను తెలిపారు. జిల్లా స్థాయిలో సబ్ జూనియర్స్, క్యాడెట్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో బాలబాలికలకి వేర్వేరుగా పోటీలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే 37వ సబ్ జూనియర్, 6వ క్యాడెట్, 40వ జూనియర్స్, 39వ సీనియర్స్ రాష్ట్రస్థాయి పోటీల ఎంపికలు నిర్వహించ నున్నట్లుగా తెలియజేశారు. ఈ నేపధ్యంలో జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు ఈనెల 7 (శుక్రవారం) సాయం త్రం 5 గంటలలోగా పేర్లు,ఇతర వివరాలను తెలియజేయాల్సిందిగా తైక్వాండో శ్రీను కోరారు. ఇతర వివరాలకి కోచ్ గౌతంను 89195 91487 ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరని తెలియజేశారు.

ఎంఈఓగా రాజేంద్రప్రసాద్ బాధ్యతల స్వీకారం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస మండల విద్యాశాఖ అధికారిగా డాక్టర్ గెద్దాపు రాజేంద్రప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన డా. రాజేంద్రప్రసాద్ కు సిఆర్‌పిలు, పుష్ప గుచ్ఛం అందించి సాగర స్వాగతం పలికారు. అంత బాధ్యతాయుతంగా పనులు నిర్వహించు కోవాలని బాధ్యతలు చేప ట్టిన రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు బి. నర్సింగరావు,డి. శ్రీనివాస్, ఎస్.ప్రశాంత్, సిహెచ్. శైలజ, ఎస్.చంద్రకళ, కె.జ్యోతి, కె.ధనలక్ష్మి, యంవి యస్ రమణ, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

గురండిలో టీడీపీ భవిష్యత్‌కు గ్యారంటీ

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం అధిష్టానం ఆదేశాలు మేరకు మండలం గురండి గ్రామంలో భవిష్యత్ కు గెరెంట్ కార్యక్రమం మండలం గురండి గ్రామంలో మంగళవారం జరిగింది.పాతపట్నం ఆ పార్టీ ఇంచార్జి ,మాజీ ఎమ్మెల్యే కలమట వేంకట రమణమూర్తి ,స్థానిక ఆ పార్టీ ఎంపీటీసీ ,మాజీ వైస్ ఎంపీపీ ఆగతముడి బై రాగి నాయుడు,లు గ్రామంలో పర్యటించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి వస్తుంది అన్ని వర్గాలకు ముఖ్యంగా మహిళా లకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలు రైతులు కు మేలు చేకూర్చే పథకాలను అమలు చేస్తోంది అని మాజీ ఎమ్మెల్యే కలమాట ప్రజలు కు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు నుండి స్పందన బాగా ఉంది వైసీపీ పాలన పోయి బాబు పాలన రావాలని కోరుతున్నారు అని వైస్ ఎంపీపీ ఆగతముడి బై రాగి నాయుడు ,మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కమలాకర్ ,టీడీపీ నాయుకులు నూలు వీరభద్ర స్వామి, టి.తిరుపతి రావు ,తిమర జగథేస్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి

- ఎంపీటీసీ చందాన పూర్ణచంద్రుడు

విశాలాంధ్ర-కవిటి: పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీటీసీ సభ్యులు చందాన పూర్ణచంద్రుడు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళ వారం మండలంలోని డి.గొనపపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 4,500 వేల రూపాయల విలువగల సీలింగ్ ఫ్యాన్లు, వాటర్ క్యాన్లు పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొద్ద చందనం, పత్రికా ప్రతినిధి కరగాన లక్ష్మీనారాయణ, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి ఉద్యమ స్ఫూర్తి... భావితరాలకు దిక్సూచి

విశాలాంధ్ర-టెక్కలి : బ్రిటిష్ పాలకులను

ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం ప్రాంతం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి భావితరాలకు దిక్సూచి అని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం యుగంధర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలోలో మంగళ వారం అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళు లర్పించారు. అనంతరం యుగంధర్ మాట్లా డుతూ భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల శక్తి, సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం పొందిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని, భారతదేశానికి స్వాతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన యోధుడు కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని, మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవ దానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేయాలని నిర్ణయించుకున్నాడు. వారికి వారి హక్కులను వివరించి, వారిలో ధైర్యాన్ని పెంపొందించి, అన్యాయాలను ఎదిరించే విధంగా వారిని తయారుచేసి విప్లవ నాయకుడిగా అల్లూరి ఎదిగాడని ఆయన అన్నారు. 1924 మే 7వ తేదీన కొయ్యూరు గ్రామ సమీపంలో ఆయన ఉండగా పోలీసులు పహరించి ఆయన బంధించి ఆయనపై కాల్పులు జరిపారని, 27 యేళ్ల యుక్త వయసులోనే మన్యం ప్రజలను చైతన్యవంతం చేసి, విప్లవ యోధులుగా వారిని తయారుచేసి తన ప్రాణాలు విడిచారని ఆయన జయంతి సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు బి నాయుడు, ఎం రాజు, కృష్ణ, కళ్యాణ్, రవికుమార్, ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేటలో : బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం

ప్రాంతం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు అన్నారు. నరసన్నపేట లో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల శక్తి, సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం పొందిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని, భారతదేశానికి స్వాతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన యోధుడు కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని, మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేయాలని నిర్ణయించుకున్నాడు. వారికి వారి హక్కులను వివరించి, వారిలో ధైర్యాన్ని పెంపొందించి, అన్యాయాలను ఎదిరించే విధంగా వారిని తయారుచేసి విప్లవ నాయకుడిగా అల్లూరి ఎదిగాడని ఆయన అన్నారు. 1924 మే 7వ తేదీన కొయ్యూరు గ్రామ సమీపంలో ఆయన ఉండగా పోలీసులు పహరించి ఆయన బంధించి ఆయనపై కాల్పులు జరిపారని, 27 యేళ్ల యుక్త వయసులోనే మన్యం ప్రజలను చైతన్యవంతం చేసి, విప్లవ యోధులుగా వారిని తయారుచేసి తన ప్రాణాలు విడిచారని ఆయన జయంతి సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎన్. సాంబశివరాజు, ఎ. రాము, ఎల్. కిషోర్, పి హరి తదితరులు పాల్గొన్నారు.

పలాసలో : ఆదివాసిల ఆరాధ్యుడు విప్లవ

జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని వంకల మాధవరావు అన్నారు. మంగళవారం ఆయన జయంతిని పలాస మండలం మామిడిపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వంకల మాధవరావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా మన్యంలో ఆదివాసి ప్రజలను చైతన్యం చేస్తూ దేశ స్వాతంత్రం కోసం విల్లంబులెక్కిపెట్టి బ్రిటీష్ ముష్కరులను గడగడలాడించి 1924 మే 7అమరుడు అయ్యారన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం ఆనాడు దేశంలో పెద్ద ఎత్తున జరిగిందని అధికార మార్పిడి జరిగిన తర్వాత ఇవాళ వెల్కమ్ ఇండియా అంటూ వివిధ సామ్రాజ్యవాద దేశాలకు గ్లోబలైజేషన్ పేరుతో దేశంలో ఉన్న సహజ వనరులను అప్పనంగా దేశ పాలకులే అప్పగిస్తున్నారని అన్నారు. సహజ వనరుల రక్షించుకోవడం కోసం అల్లూరి లాంటి విప్లవ వీరుల స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు జాతీయ ఉద్యమంలో అమరులైన భగత్ సింగ్, రాజ్ గురు, శుఖదేవ్ అల్లూరి, బట్టకేశ్వర దత్ తదితర విప్లవ వీర కిశోరాలను స్మరించుకోవడం అంటే దేశభక్తి కలిగిన విద్యార్థి యువకులు మేధావులు సామ్రాజ్యవాదానికి పెట్టుబడిదారీ విధానానికి భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు అల్లూరి విగ్రహానికి రమేష్ మాస్టారు పూలమాల వేశారు. ఆయనతో పాటు నారం కృష్ణారావు, రామారావు, జిల్లా అధ్యక్షురాలు పిడబ్ల్యూ బతకల ఈశ్వరమ్మలు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలందాలి : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస : అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం వ%శీ%జంగి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ప్రతి గడపకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాల పట్ల ప్రజల్లో మరింత అవగాహన చైతన్యం కల్పించే విధంగా చివరి లబ్ధిదారుడికి కూడా పథకం అందుతుందా లేదా తెలుసుకొని అందని కుటుంబలకు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గుర్తించి పథకం అందే విధంగా చూడాలని అధికారులకు ఆదే శించారు. ఇది ప్రజల ప్రభుత్వమని పార్టీలకతీతంగా పథకాల అందించాలని ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ మరియు స్థానిక నాయకులు బెండి గోవిందరావు,పి ఎ సి ఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సోమరాజు, మాను కొండ, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ మరియు సర్పంచులు, ఎంపీ టీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధి కారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పొలంబడిలో ప్రకృతి వ్యవసాయ పాఠాలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలం జరజాం పంచాయతీ గొలువివానిపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. సిబ్బంది మాస్టర్ ట్రైనర్ లక్ష్మనాయుడు మాట్లాడుతూ ప్రతి వారం కూడా క్రమం తప్పకుండా మేము గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని అలాగే రైతులకు సేద్య పద్ధతులను వివరిస్తూ రానున్న ఖరీఫ్ కు సీజన్ లో రైతులు ఏ విధంగా పంటలలో ఈ ప్రకృతి సేద్య పద్ధతులను ఆచరిస్తూ పెట్టుబడులు తగ్గించుకుంటూ దిగుబడులను పెరిగేలా పలు అంశాలపై శిక్షణా తరగతులను ఇస్తున్నామని అన్నారు. అదేవిధంగా ప్రతి రైతు కూడా ఎరువులు పురుగు మందులు వినియోగించకుండా కేవలం ప్రకృతి సేద్యం ద్వారా పంటలను పండిస్తూ మంచి ఫలితాలను పొందవచ్చునని, ఈ ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులను ఒక కాంపాక్ట్ బ్లాకు గా గుర్తించి వాటిలో పూర్తిగా వరి పంటలు అయితే రాజీలేని సూత్రాలు పాటించేలా మా సిబ్బంది రైతులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ఈ ప్రకృతి సేద్య విధానాలను వాళ్లకు తెలియపరుస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామంలో మరింత బలోపేతం చేయడానికి ఆ దశగా పనిచేస్తున్నారని అందువలన గ్రామంలో రైతులందరూ కూడా మా సిబ్బంది సేవలను వినియోగించుకుంటూ పూర్తిగా ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు రామకృష్ణ, గొలివి అప్పన్న పాల్గొన్నారు.

అమ్మ ఒడితో విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

విశాలాంధ్ర-కవిటి : అమ్మ ఒడి పథకంతో విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని ఎం ఎల్ సి నర్తు రామారావు అన్నారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఒడి వారోత్సవాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పేదరికం శాపం కాకూడదు అన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో పూర్తిస్థాయిలో మార్పులు తీసుకొచ్చి ప్రతిష్టాత్మకమైన పథకాలతో ప్రతి కుటుంబానికి చేదోడుగా ఉన్నట్టు ప్రత్యేక ప్రణాళికతో విద్యా వ్యవస్థను తయారు చేశారని అన్నారు.అర్హత గల ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ప్రతిభ గల పేద విద్యార్థులకు విద్య శాపం కాకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఉన్నతంగా ప్రతి ఒక్కరు ఎదిగేందుకు ప్రత్యేక ప్రణాళికతో పాలన కొనసాగిస్తున్నారని మట్టిలో మాణిక్యాలను వెలుగుతీసి, వారికి ప్రోత్సాహాన్ని అందించడం విద్యాసంస్థల్లో ఫలితాలను మరింత మెరుగు పర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలన ప్రవేశ పెట్టడం ద్వారా, ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం సమూల మార్పులను తీసుకువచ్చిందని ఒకవైపు మౌలిక సదుపాయా లను మెరుగుపరుస్తూనే, విద్యార్థుల సంక్షేమ కోసం మరెన్నో కార్యక్రమాలను అమలుచేస్తోందని జగనన్న అమ్మ ఒడి, మనబడి నాడు-నేడు, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద. ఆణిముత్యాలు డిజిటల్ తరగతులు, ఆంగ్ల మాధ్యమ బోధన, ట్యాబ్ల పంపిణీ పథకాలు, కార్యక్రమాలు మచ్చుతునకలుగా చెప్పవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ , స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణ రావు, స్వచ్ఛభారత్ డైరెక్టర్ కృష్ణారావు రౌలో, ఎంపీటీసీ నీలాచలం, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ పులకల శ్రీరాములు, ఏఎంసీ ఉపాధ్యక్షులు నీలయ్య, మాజీ ఎంపీపీ పి ఎం తిలక్,జల్లు యుగంధర్, వైయస్ రామణ, మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : ఎదురెదురుగా వస్తున్న కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మెళియపుట్టి మండలంలో మంగళవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. మెళియాపుట్టి మండలం, గొప్పిలి పంచాయతీ సమీపంలో కాంట్రాగడ గ్రామం బస్సు స్టాండ్ దగ్గరలో మంగళవారం మధ్యాహ్నం పలాస వైపు నుండి వస్తున్న కారు, గొప్పిలి వైపు నుండి మోటార్ సైకిల్ పై వెళ్తున్న కారు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒరిస్సాకి చెందిన బేటారాసింగి గ్రామం కిశోర్ చంద్ర బెహరా తండ్రి మార్కండా బెహరా, అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు శవపంచనమా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై ఎస్సై టి. రాజేష్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-జలుమూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైసీపీ యువ నాయకులు, జడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. జలుమూరు మండలం పెద్దదుగాం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు లబ్ధిదారులకు ఎంపీపీ వాన గోపి, సర్పంచ్ తర్ర మాధవి భాస్కర్‌చే రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు.

దిశ సైబర్ కవచ్‌తో సైబర్ మోసాలకు చెక్ : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : సైబర్ మోసాలకు చెక్ పెట్టేలా దిశ సైబర్ కవచ్ సాఫ్ట్వేర్ మిషన్ ఎంతగానో ఉపయోగపడు తుందని జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక తెలిపారు.జిల్లా ప్రజలకు అందు బాటులో ఉండేటట్లు జిల్లా పోలీస్ కార్యాలయంలో దశ సైబర్ కవచ్ మానిటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు దిశ సైబర్ కవచ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దిశ సైబర్ కవచ్ మానిటర్ ను జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైబర్ మానిటర్ కు కనెక్ట్ చేసి స్కాన్ చేస్తే అందులో ఉన్న వైరస్,సైబర్ మాల్వార్ తో పాటు తెలియకుండా ఇన్స్టాల్ అయిన యాప్ లను కూడా గుర్తించి తొలగించవచ్చు జిల్లా ప్రజలకు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీలు టిపి విఠలేశ్వర్, జె.తిప్పే స్వామి, డిఎస్పీలు వై. శృతి,ఎస్. బలారాజు,పరిపాలన అధికారి గోపినాథ్, సిఐలు బి. ప్రసాద్ రావు, శ్రీనివాసరావు, సన్యాసి నాయడు, పప్పల శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఆర్ఐలు ఉమ మహేశ్, బి. ప్రేదీప్, ఎస్ఐలు,పోలీసు సిబ్బంది, కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం ఆదర్శప్రాయం. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం నేటికి మన అందరకీ ఆదర్శప్రాయమని జిల్లా ఎస్పీ జి.అర్.రాధిక కొనియాడారు. అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి పురస్కరించుకొని ఎస్పి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనముగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు టి.పీ.విఠలేశ్వరరావు, జె. తిప్పే స్వామి, డీఎస్పీలు వై శృతి, ఎస్ బాలరాజు, సీఐలు శ్రీనివాసరావు, సన్యాసి నాయడు, ప్రసాద్, శ్రీనివాసరావు, సత్యనారాయణ, అర్ఐలు ఉమా మహేశ్వరరావు, ప్రేదిప్,ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది,కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

బుధవారం 5, జూలై 2023

జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-నందిగాం: మండలం గిరిజన గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. మంగళవారం మండలం హర్షపాడు గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తిలక్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులు అందరికీ నేరుగా ప్రభుత్వ పథకాలు వారి ఖాతాలకు జమ చేస్తున్నారని తెలిపారు. గిరిజన గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అందకపోతే ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ఉన్నతాశయంతో జగనన్న సురక్ష కార్యక్రమం అధికారులు ప్రజాప్రతినిధుల ద్వారా నిర్వహిస్తున్నారని ప్రజలంతా అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించాలని సూచించారు. 300 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కురమాన బాలకృష్ణ రావు, ఎంపీడీవో శివప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ భాగ్యలక్ష్మి, జేసిఎస్ కన్వీనర్ జద్యడ జయరాం, చిన్ని జోగారావు యాదవ్, సర్పంచులు తమరి రాజు, ఎంపీటీసీలు పలువురు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

-ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె సి రెడ్డి

విశాలాంధ్ర -ఎచ్చెర్ల : రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్ జీ యు కె టి) పరిధిలోని ట్రిబుల్ ఐటీల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్జీయూ కేటీ చాన్సలర్ ప్రొఫెసర్ కేసి రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం ఐటి క్యాంపస్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016లో శ్రీకాకుళం, ఒంగోలులో ట్రిపుల్ ఐటీ లను ఎలాంటి మౌలిక సదుపాయాలు, అలాగే రెగ్యులర్ బోధన సిబ్బంది లేకుండానే ప్రారంభించారన్నారు. అప్పట్లో నియామకాలు కూడా అధికారికంగానే జరిగాయని చెప్పారు. ఈ నాలుగు వేల లోనే నూజివీడు నుంచి శ్రీకాకుళం క్యాంపస్ కు రెండు బ్యాచిలు, ఇడుపులపాయ నుంచి ఒంగోలుకు నాలుగు బ్యాచీలు తీసుకువచ్చామన్నారు. 2019లో ఛాన్సలర్గా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెగ్యులర్ బోధకుల నియామకానికి ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకు వచ్చినట్లు చెప్పారు. రెగ్యులర్ బోధకుల నియామకానికి కోర్టు అభ్యంతరాలు వ్యక్తం కావడంతో తాత్కాలికంగా ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్పై సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా యుజిసి రూపొందించిన విధానం మేరకు ఈ నియామకాలు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ నాలుగేళ్లలోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీలకు ఏఐసిటిఈ, ఆర్జీయూకేటీకి యుజిసి గుర్తింపు తీసుకువచ్చామని చెప్పారు. శ్రీకాకుళం క్యాంపస్ లో అకడమిక్, హాస్టల్ భవనాలపై చేపట్టిన అదనపు భవనాల నిర్మాణాలు పూర్తి కాగా 3,000 మందికి సరిపడే అకాడమిక్ బ్లాక్, ప్రయోగశాల భవన నిర్మాణాలు జరుగుతున్నాయి అన్నారు. భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తికి ఆర్జీయూకేటీని గ్రీన్ ఛానల్ పరిధి లోనికి తీసుకు వచ్చి బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. ఒంగోలు ట్రిపుల్ ఐటీ కి కొత్త భవనాలు నిర్మాణానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. 2022 - 23 విద్యా సంవత్సరంలో రూ. 49 కోట్లతో 16,500 ల్యాప్టాప్ లు కొనుగోలు చేశామన్నారు. ఏ క్యాంపస్ కు ఆ క్యాంపస్ లోనే సర్టిఫికెట్ల పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వర్ రావు, ఓఎస్డి ప్రొఫెసర్ ఎల్ సుధాకర్ బాబు, ఏవో ముని రామకృష్ణ, అకాడమిక్ డీన్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సురక్షతో ప్రజలకు మరింత మేలు

విశాలాంధ్ర-సోంపేట : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎంపీపీడాక్టర్ నిమ్మన దాసు,జెడ్పీటీసీ తడక యశోద పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో మండలంలో మంగళవారం ఎంపివిఆధ్వర్యంలో జెడ్పీటీసీ ఆధ్వర్యంలో ఒక బృందం వేర్వేరుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షుడు బుద్దాన శ్రీకృష్ణ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత నాణ్యతగా అందించడంతో పాటు ప్రజలకు అవసరమైన వివిధ రకాల ధృవపత్రాలు నేరుగా ఈ కార్యక్రమం ద్వారా ఆయా కుటుంబాలకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇటువంటి మహత్తరమైన కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలన దక్షతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ సత్యన్నారాయణ, ఎంపీడిఓ వెంకటరమణ, వెలుగు ఎపిఎం రమణమ్మ, డిఎల్పిఓ ఐవి రమణ, ఈఓఆర్డి వాసుదేవరావు, సర్పంచ్ తడక జోగారావు, ఎంపీటీసీ పోలాకి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నూతన స్థలాన్ని సబ్ కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర గ్రామంలో నూతనంగా పట్టాలిచ్చేందుకు వంశధార కాలువ పక్కన ఉన్న స్థలాన్ని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. గతంలో గ్రామానికి దూరంగా ఉన్న చెరువు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో జగనన్న కాలనీ పట్టాలు ఇచ్చారు. పట్టాలు జారీ చేసిన ఎవరు అక్కడికి వెళ్లి ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదని స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి దృష్టికి, సమావేశంలో ఉన్న అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. బోరుభద్ర లోనే వంశధార కాలువ పక్కన ఉన్న ప్రయివేటు ఖాళీ స్థలాన్ని పరిశీలించి అక్కడున్న వారందరికీ, జగనన్న పట్టాలు స్థానంలో ఇక్కడ స్థలాలు కల్పించాలని కోరిన విషయం విధితమే. ఈ మేరకు సబ్ కలెక్టర్ ఉన్న స్థలాన్ని పరిశీలించారు. స్థానిక సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావును ఇక్కడ ఉన్న అనుకూల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు తహసిల్దార్ జై చలమయ్య, వార్డు సభ్యులు డాక్టర్ ధర్మవరపు అప్పారావు, జగనన్న కాలనీ లబ్ధిదారులు, అధికారులు పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ ఉన్నారు.

గుండెపోటుతో డీలర్ మృతి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం అమలపాడు గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సకలాభక్తుల ప్రభాకరరావు (62) గుండెపోటులో సోమవారం రాత్రి మృతి చెందారు. ఈయనకు నలుగురు కుమారులు, భార్య ఉన్నారు. ఈయన మృతి పట్ల మండల రేషన్ డీలర్ల సంఘం సభ్యులు తవిటయ్య, కోనేరు కామేశ్వరరావుతో పాటు మండల డీలర్లు సంతాపం తెలిపారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-పలాస: మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు హెచ్.వాసంతి, ఎస్.భీమశంకర్, కె.రాజేశ్వరి, టి.రామన్నాయుడు, ఎం.మోహన రావులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వైకుంఠరావు మాట్లాడుతూ ఎక్కడ పనిచేసినా నిబద్ధతో పని చేస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరికి ఘనంగా నివాళులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ ఘనంగా నివాళులు అర్పించారు. అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జాయింట్ కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల శక్తి, సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం పొందిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని, భారతదేశానికి స్వాతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన యోధుడు కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని, మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. 27 యేళ్ల యుక్త వయసులోనే మన్యం ప్రజలను చైతన్యవంతం చేసి, విప్లవ యోధులుగా వారిని తయారుచేసి తన ప్రాణాలు సహితం వీడు విడిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి. ఆర్. ఓ మురళీ కృష్ణ, డి. ఎస్. ఓ వెంకటరమణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనురాధ, కలెక్టరెట్ ఎ.ఓ రాజేశ్వరరావు, హెచ్. సెక్షన్ సుపరెంటెండెంట్ ఎం శ్రీకాంత్ వివిధ కార్యాలయాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : మన్యం వాసుల కష్టాలను

కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి వారికి పోరాటాలు నేర్పిన వ్యక్తి అల్లూరి సీతారామరాజుయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో టీడీపీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం ప్రజలకు తమ హక్కులను వివరించి, వారిలో ధైర్యాన్ని పెంపొందించి, అన్యాయాలను ఎదిరించే విధంగా తయారుచేసాడని, అలాగే మన్యం లోని గిరిజనులను సమీకరించి, వారిని దురలవాట్లకు దూరంచేసి, వారికి యుద్ధవిద్యలు, గెరిల్లా యుద్ధపద్ధతులు నేర్పి వారిని పోరాటానికి సిద్ధం చేశాడని ఆయన తెలిపారు. అల్లూరి చేసిన పోరాటాలు ఎంతో మందికి స్ఫూర్తి కలిగించాయని, ఆయన ధైర్యసాహసాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, దేశం నేతలు వెలమల కామేశ్వరావు, నంబాళ శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, కోరాడ గోవిందరావు, కర్రి అప్పారావు, పట్ట సింహాచలం, హనుమంతు అప్పలరాజు, రెడ్డి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో : స్వాతంత్ర్యపోరాట యోధుడు

అల్లూరి సీతారామరాజు బ్రిటిష్వారికి వ్యతిరేకంగా జరిపిన వీరోచిత పోరాటం ఆయన దేశభక్తి ఎనలేనిదని ఆయన మార్గం ఎంతో అనుచరణీయమని,యువతకు స్ఫూర్తిదాయకమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. జింకిభద్ర గ్రామంలో అల్లూరి జయంతి సందర్భంగా మంగళవారం సీతారామరాజు విగ్రహానికి తహశీల్దార్ సత్యన్నారాయణ, డిపిఎల్ఓ ఐ.బి.రమణలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరిజన గిరిజన, రైతాంగ, బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉంటూ బ్రిటిష్ పాలనలో అధికారులకు ఎదురొడ్డి చిచ్చరపిడుగులా చెలరేగి స్వాతంత్ర్య సంగ్రామంలో వీరోచిత పోరాట పటిమతో భారతీయుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న అల్లూరిసీతారామరాజు అందరికీ ఆమోదయోగ్యమైన తిరుగులేని నాయకుడు అని అన్నారు. ఇటువంటి నాయకుడు మన భరతభూమిపై జన్మించడం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి తెంబ వాసుదేవరావు, గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధి బత్తుల షన్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

కవిటీలో : స్వతంత్ర ఉద్యమంలో సాయుధ

పోరాటం జరిపిన మహా వీరుడు అల్లూరి సీతారామరాజు అని ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం పి వై జి పుట్టుగ గ్రామంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ చేతుల మీదుగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దేవదాస్ మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నీల తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ముగింపు ఉత్సవాలు భారతీయ విద్యా కేంద్రం పూడి వెంకటరమణ విజ్ఞాన భారతి జగతి పాఠశాలలో నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు విప్లవ వీరుడని, అగ్ని కణం అని, స్వాతంత్ర సంపాదనలో తన పాత్ర కీలకమని, బ్రిటీష్ వారిని గడగడలాడించిన వీరుడని, చింతపల్లి పోలీస్ స్టేషన్ పై 1922 ఆగస్టు 22న దాడి చేసిన వీరుడని అతని గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఎం. ముకుందరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్య డి.డిల్లేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అరసవల్లిలో : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను కొనసాగించడానికి నేటి తరం యువత పునరంకితం కావాలని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. నగరంలోని శాంతినగర్కాలనీలో ఉన్న గాంధీ మందిరంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎపీ బీసీ

అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆగూరు ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చౌదరి లక్ష్మణరావులు మాట్లాడుతూ బ్రిటీష్ దోపిడీ విధానంపైన, అణిచివేతపైన వందేళ్ల క్రితం గిరిజనుల్లో చైతన్యం వచ్చి ఉద్యమం లేవదీసిన గొప్ప వ్యక్తి సీతారామరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కూన అన్నంనాయుడు, మురళీ కష్ణ, కూన కసవయ్య, పైడి జోగారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్లో : అల్లూరి సీతారామరాజు

జయంతి సందర్భంగా స్థానిక గాంధీ స్మృతి వనంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా అధికారులు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి కిరణ్ కుమార్, జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణరావు, సెట్శ్రీ సీఈఓ ప్రసాద్, అకౌంటెంట్ డి శ్రీనివాసరావు, మేనేజర్ అప్పలనాయుడు, అకౌంటెంట్ రమణ, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పొన్నాడ రవికుమార్, ఇంటెక్ కన్వీనర్ రాధా ప్రసాద్, సహాయ పర్యాటక అధికారి డి రమేష్ క్లబ్ నెంబర్ తర్లాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో :మండలంలోని ధర్మవరం జడ్పీ

ఉన్నత పాఠశాల ఆవరణలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ఛార్జి హెచ్ఎం హరికృష్ణ, ఎల్ఐసీ ఉద్యోగి టేకి ఆచారి, గ్రంథాలయాధికారి మలిపెద్ది చంద్రశేఖర్, స్థానిక టీడీపీ నేత రుప్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాల విద్యార్థుల మొదటి సెమిస్టర్ ఫలితాలను మంగళవారం విడుదల చేశారు బి ఏ లో 975 కు 410 మంది, బీబీఏలో 132కు 84 మంది, బిసిఏ లో 210కు 109 మంది, బీకాం లో 1416కు 621 మంది, బీఎస్సీలో 5397కు 1971 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం అన్ని కోర్సుల్లో కలిపి 8130కు 3190 ఉత్తీర్ణులై 39.30% ఫలితాలు సాధించారు. ఫలితాలు వివరాలను జన్మభూమి వెబ్సైట్లో పొందుపరిచినట్లు పరీక్షలు విభాగం డీన్ డాక్టర్ ఎస్ ఉదయ్ భాస్కర్ తెలిపారు.

పురంధేశ్వరి నియమాకం పట్ల హర్షం

విశాలాంధ్ర-టెక్కలి : మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురంధేశ్వరి ఆంధ్ర రాష్ట్ర బీజేపీ అధ్యక్షరాలుగా నియాకం పట్ల బీజేపీ టెక్కలి నియోజకవర్గం నాయకులు డా. హనుమంతు ఉదయ్ భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ కార్యవర్గంలో స్థానం దక్కించుకున్న మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కి హృదపూర్వక అభినందనలు తెలిపారు. 2019 లో బీజేపీ తరఫున టెక్కలి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సమయంలో తన తండ్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు పోటీ చేసిన నియోజకవర్గం కావటంవల్ల ప్రత్యేకమైన ఆసక్తి చూపించారని ఉదయ్ భాస్కర్ గుర్తు చేశారు. జై సమైఖ్యాంధ్ర పార్టీ తరఫున టెక్కలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం మా కుటుంభానికి ఇచ్చిన విషయం తెలియజేశారు.

చిన్నారి వైద్యానికి కళింగ వైశ్య సేవా సంఘం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అరసవల్లి : శ్రీకాకుళం జిల్లా, టెక్కలి గ్రామానికి చెందిన కోరాడ కృష్ణమూర్తి, సంధ్యల ఆరు రోజుల కుమార్తెకు ప్రేగులు గుండెకు అడ్డుపడి ఎడమ వైపు ఉండాల్సిన గుండె, కుడి వైపు చప్పుడు వినిపించడంతో ఒక్క సారి వైద్యులు ఆశ్చర్యానికి గురయ్యారు. తల్లి తండ్రులు శ్రీకాకుళం కిమ్స్ వైద్యశాలకు తీసుకొని వెళ్లగా, పరీక్షించిన వైద్యులు విశాఖపట్నం వంశీ ఆర్కేకు వెళ్ళమని చెప్పారు. సుమారు రూ.3లక్షల వరకు అప్పుచేసి పాప వైద్యానికి ఖర్చుపెట్టారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కృష్ణ మూర్తి, నరసన్నపేట కళింగ వైశ్య సేవా సంఘాన్ని ఆర్థిక సాయం చేయమని కోరగా స్పందించిన సభ్యులు వివిధ స్వచ్ఛంద సంస్థలుకి, వాట్సాప్ గ్రూపు ద్వారా పాప విషయాన్ని తెలియపరిచారు. కళింగ వైశ్య సేవా సంఘం ద్వారా ఒక లక్ష రూపాయలు, వివిధ స్వచ్ఛంద సంస్థ ద్వారా 50 వేలు మొత్తం ఒక లక్ష 52 వేలుని మంగళవారం కిమ్స్ వైద్యశాలలో కళింగ వైశ్య సభ్యుల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమం లో ముఖ్య కారకులు ఎం. సుధాకర్ ను పలువురు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, శ్రీకాకుళం టూటౌన్ ఎస్ఐ లక్ష్మణ మూర్తి, నరసన్నపేట సంఘ పెద్దలు తంగుడు జోగారావు, పూన్న వెంకటేశ్వరరావు, రంగనాథ్, బోయిన బాలకృష్ణ, ఎం. సుధాకర్, సిక్కోలు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి పొడుగు చరణ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

పురంధేశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం : భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గా నియమితులైన దగ్గుబాటి పురందేశ్వరికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఎచ్చెర్ల అసెంబ్లీ కన్వీనర్ నదుకుదుటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్) హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర మంత్రి గా మీ ఎనలేని సేవలందించి, తమ పనితీరు తో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పురందేశ్వరి సేవలు పజా సేవ అనిర్వచనమని, ఆంధ్రుల అభిమాన ఆడపడుచు గా మంచి గుర్తింపు తెచ్చుకున్నార ని అన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపట్టి రాష్ట్రం లో పార్టీ వైభవం నకు తిరుగులేని విధంగా ఆమె నాయకత్వం లో బలోపేతం అవుతుందని ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ లోని ప్రతీ కార్యకర్త మరింత ఉత్సాహం తో మీ వెంటే నడుస్తారని, మరింత మంది నాయకులు, కార్యకర్తలు మీ నాయకత్వం నకు ఆకర్షితులై పార్టీ లోకి చేరికలు జరుగతాయని అన్నారు. రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా, జాతీయ పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

అన్నక్యాంటీన్కు రూ. 7వేలు వితరణ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మండల కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం అవరణలో పేదల కోసం ఏర్పటు చేసిన అన్న క్యాంటీన్కు కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం గ్రామ మాజీ ఎంపీటీసీ హనుమంతు అప్పలరాజు, వింజాంపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు హనుమంతు శేషగిరిలు మంగళవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు రూ. 7వేలు నగదును వితరణగా అందజేశారు. ఈ మొత్తాన్ని అన్నక్యాంటీన్కు స్టీల్ ప్లేట్లు కొనుగోలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, టీడీపీ నాయకులు వెలమల కామేశ్వరావు, కోరాడ పెద్దగోవింద, బోయిన ఋత్విక్, లాడి శ్రీనివాస్, కోరాడ గోవిందరావు, సాసుమంతు ఆనందరావు తదితరులు ఉన్నారు.

వరి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం డోకులపాడు పంచాయతీలో మంగళవారం రైతులకు వరివిత్తనాలు సర్పంచ్ వడ్డి సరిత కరుణాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రైతు పక్షపాతి అని, రైతు భరోసా వంటి అనేక పథకాలు పెట్టి రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలిగించారని అన్నారు. కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను ఈఓ పరిశీలన

విశాలాంధ్ర-హిరమండలం : మేజర్ పంచాయతీ పరిధిలో రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఇన్ ఛార్జ్ ఈ.వో ఎ నర్సింగరావు తెలిపారు. అంబేద్కర్ వీధిలోని జరుగుతున్న పారిశుద్ధ్య పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కాలువలో పూడికలు తీయిస్తున్నామని, వర్షాలు కురిసినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేయిస్తున్నామని ప్రజలకు మురికి కాలువలు వలన ఎ ఇబ్బందులు లేకుండా చూడడమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు.

జగనన్న సురక్ష పథకం ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం : ఎంఎల్వో సందీప్రెడ్డి

విశాలాంధ్ర-మందస: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు అందిస్తామని ఎంఎల్వో చినపాన సందీప్రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో నారాయణపురం, బేతాళపురం, బాలిగాం, దున్నవూరు, లోహరిబందలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఏవైనా అవసరాలుంటే సచివాలయంలో జరగబోయే డ్రైవ్ క్యాంపు రోజు అధికారుల సమక్షంలో ధృవీకరణ పత్రాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనరు చింతాడ గణపతి, వైస్ఎంపిపి ప్రసాద్, సర్పంచ్ సురేష్ పాణిగ్రాహిలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం బాతుపురం సచివాలయంలో సర్పంచ్ సృజన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్కుమార్ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మంచి జరగాలని, లబ్ధిదారులు ఏ ఒక్కరు మిగిలిపోకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి పొందాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఈ పథకం ప్రవేశ పెట్టారని అన్నారు. కార్యక్రమంలో 175 సమస్యలను వెంటనే పరిష్కరించి ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ అప్పలస్వామి, ఇవోపిఆర్డి తిరుమల, వైస్ ఎంపిపి తమ్మినేని శాంతారావు, మండల జెసిఎస్ ఇన్చార్జీ వడ్డి కరుణాకర్, పైల అప్పారావు, తామాడ సరస్వతిలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పలాస : గ్రామాల్లో అర్హులైన ప్రభుత్వ పథకాలకు నోచుకోని లబ్ధిదారులకు జగనన్న సురక్ష ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎంపిపి ఉంగ ప్రవీణ్ అన్నారు. మంగళవారం మాకన్నపల్లి సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 470 వివిధ రకాల ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సైని దేశయ్య, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సొర్ర తిరుపతిరావు, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు, పలాస ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, వ్యవసాయ సలహా బోర్డు కమిటీ చైర్మన్ గొర్ల వేణు, ఎంపిటిసి కోరాడ నిరోషా, దువ్వాడ రవి, కొర్ల సంతు, తామాడ మదన్, ఎంపిడివో రమేష్నాయుడు, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కాశీబుగ్గ : అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలను పొందని వారిని గుర్తించి తక్షణమే పథకాలను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జగనన్న సురక్ష పథకం అమలు చేశారని దీనిని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మంగళవారం పద్మనాభపురం, మొగిలిపాడు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేద, మధ్య తరగతి కుటుంబాలను ఆదుకుంటుందని, వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో లేవని అన్నారు. అనంతరం అర్హులైన వారిని గుర్తించి అక్కడికక్కడే ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, కమిషనర్ నాగేంద్రకుమార్, వైస్ చైర్మన్లు మీసాల సురేష్, బొర క్రిష్ణారావు, శిష్టి గోపి, పశువైద్య సంచాలకులు చంద్రశేఖర్, దున్న సత్యం, కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

బీఆర్ఏయూలో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ కేంద్రంగా పీజీ, డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంఈడీ, ఎంజేఎంసీ, ఎంఎల్ఐసీ, ఎంఎల్ఐసీ, ఎంబీఏ, బీఈడీ, బీపీఈడీ, డీపీఈడీ కోర్సులకు సంబందించి 4వ సెమిస్టర్, బీటెక్ విద్యార్థులకు 6,8 సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగాయి. ఈ పరీక్షలకు వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు పరిశీలించి పరీక్షలు సక్రమంగా జరిగేలా చూడాలని ఇన్విజిలేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ సీహెచ్ ఏ రాజేంద్రప్రసాద్, పరీక్షల విభాగం డీన్ ఎస్.ఉదయభాస్కర్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.